ప్రతిపక్షం

www.prathipaksham.in

గురువారం 23.10.2025 | Published from: Hyderabad | సంపుటి: 18 సంచిక: 212 పేజీలు:12 వెల రూ. 5/-

@prathipaksham | prathipaksham tv telugu



రిటైరైనా వారిద్దరు గొప్ప క్రీడాకారులు 12



సంగారెడ్డి జిల్లా మొగుడం పల్లి మండలం మాడిగి వద్ద అంతర్రాష్ట్ర చెక్ పోస్టును తొలగిస్తున్న రవాణా శాఖ అధికారులు

రవాణా చెక్ పోస్టులు క్లోజ్

అక్రమ వసూళ్లపై సీఎం సీరియస్

గంటలోపే ఆదేశాలు, మూసివేత

అంతర్రాష్ట రవాణా చెక్ పోస్టుల గుండా వెళ్లే వాహనదారుల నుంచి అధికారులు, సిబ్బంది భారీ ఎత్తున వసూళ్లకు పాల్పడేవారు. ఇక్కడ పోస్టింగ్ కోసం లక్షల రూపాయలు వెచ్చించారనే బలమైన ఆరోపణలున్నాయి. ఇటీవల ఏసీబీ వరుస దాడులలో భారీ ఎత్తున డబ్బు పట్టుబడడం, అలాగే ప్రయివేట్ వ్యక్తులను నియమించి వాహనదారుల నుంచి డబ్బులు వసూలు చేస్తున్న విషయం బయటపడింది. ఈ విషయాన్ని సీఎం రేవంత్ రెడ్డికి ఏసీబీ అధికారులు వివరించినట్లు సమాచారం. అక్రమ వసూళ్లను సీరియస్ గా తీసుకున్న సీఎం గంటలోపే చెక్ పోస్టులను ఎత్తివేయాలంటూ ఆదేశించడంతో మూతపడ్డాయి.

- తక్షణమే అక్కడ కార్యకలాపాలు నిలిపేయాలి
- బోర్డులు, బ్యారికేడ్లను వెంటనే తొలగించండి
- అక్కడి పరికరాలు సంబంధిత డీటీఓకు అప్పగించండి
- ఉత్తర్వులు జారీ చేసిన రవాణా శాఖ కమిషనర్
- గత పదేండ్లలో అవినీతి పాపాల పుట్టలా పెరిగింది
- వాహన్, సారథిలో చేరకుండా నిర్లక్ష్యం చేశారు
- మా ప్రభుత్వం వచ్చాక ఆ పథకాలలో చేరాం
- ఇక అన్ని వ్యవహారాలు ఆన్ లైన్ ద్వారానే
- సరిహద్దు నిఘాను ఎన్ ఫోర్స్ మెంట్ కు అప్పగిస్తాం
- ప్రజలకు అన్ని అంశాల మీద అవగాహన కలిగిస్తాం
- మీడియాతో రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

ప్రతిపక్షం స్టేట్ బ్యూరో

హైదరాబాద్, అక్టోబర్ 22: రాష్ట్రంలోని అన్ని రహదారులపై ఉన్న రవాణా చెక్ పోస్టులను వెంటనే ఎత్తివేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంచలన ఆదేశాలిచ్చారు. దీంతో తక్షణమే ఈ నిర్ణయాన్ని అమలు చేస్తున్నట్లు రవాణా శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. బుధవారం సాయంత్రం ఐదు గంటలలోగా మూసివేతకు సంబందించి పూర్తి నివేదికను ఇవ్వాలని సంబంధిత అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు. సీఎం రేవంత్ ఆదేశాలతో తక్షణమే చెక్‌పోస్టుల కార్యకలాపాలు నిలిపివేయాలని ట్రాన్స్ పోర్ట్ కమిషనర్ ఆకస్మిక, తక్షణ ఆదేశాలు జారీ చేశారు. చెక్ పోస్టుల వద్ద ఉన్న సిబ్బందిని వెంటనే వేరే బాధ్యతలలో వినియోగించుకోవాలని సూచించారు. రహదారుల మీద వాహనాల రాకపోకలకు ఎలాంటి అడ్డంకులు లేకుండా చర్యలు తీసుకోవాలని, చెక్ పోస్టుల వద్ద బోర్డులు, బ్యారికేడ్లు, తొలగించాలని డీటీఓలకు సూచించారు. చెక్ పోస్టుల వద్ద ఉన్న రికార్డులు, పరికరాలు, ఫర్నిచర్‌ను డీటీఓ కార్యాలయాలకు తరలించాలని

..:: మిగతా 2లో

ఉప ఎన్నికకు 'వరదలా నామినేషన్లు'

211 మంది అభ్యర్థులు, 321 సెట్లు

రాష్ట్ర చరిత్రలో రికార్డు స్థాయిలో దాఖలు



- తెల్లవారు ఝాము వరకు పత్రాల స్వీకరణ
- ఇలా రాష్ట్రంలో మూడోసారి భారీ నామినేషన్లు
- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు నిరసన తెలిపేందుకే
- 180 మంది ట్రిపుల్ ఆర్ బాధిత రైతులు
- భూములు కోల్పోతున్న బాధతో బరిలోకి
- మిగతా వారిలో నిరుద్యోగులు, ప్రజా సంఘాలు
- అంతా బరిలో ఉంటారా? అంటూ ఈసీ ఆరా
- అలా అయితే పోలింగుకు బ్యాలెట్ 'బుక్ లెట్'
- భారీ సైజులో బ్యాలెట్ బాక్సుల ఏర్పాటు?

గుర్రంపల్లి మాణిక్యప్రభు, స్టేట్‌బ్యూరో చీఫ్

హైదరాబాద్, అక్టోబర్ 22: జూబ్లీ హిల్స్ ఉప ఎన్నికలకు వరదలా నామినేషన్లు దాఖలయ్యాయి. 211మంది, 321 సెట్ల నామినేషన్లు వేశారు. రాష్ట్ర చరిత్రలోనే ఇది రికార్డు. మంగళవారం నామినేషన్లకు చివరి గడువు కావడంతో వందలాది మంది నామినేషన్లు దాఖలు చేసేందుకు క్యూ కట్టారు. వీరందరిని చూసిన అధికారులు అవాక్కయ్యారు. సాయంత్రం మూడు గంటల వరకు వచ్చిన వారికి టోకెన్లు జారీ చేసి బుధవారం తెల్లవారు ఝాము వరకు నామినేషన్లను స్వీకరించారు. ప్రధాన పార్టీల నామినేషన్లు మూడే అయినా, మిగతావన్నీ నిరసనల నుంచి పుట్టినవే కావడం ఆసక్తి రేపుతోంది. తమ సమస్యలు, డిమాండ్లను ప్రభుత్వాల దృష్టికి తీసుకువచ్చేందుకు ఆందోళనలు, ధర్నాలు, రాస్తారోకోలు చేయడం సహజమే. కానీ, ఇటీవల కాలంలో ప్రజలు, రైతులు, ప్రజా సంఘాలు కొత్త పంథాను ఎంచుకుంటున్నారు. ప్రభుత్వాలకు తమ సమస్యలను నిరసన రూపంగా తెలియజేసేందుకు ఎన్నికలను వేదికగా చేసుకుంటున్నారు. భారీ నామినేషన్ల వ్యూహంతో తమ డిమాండ్లను జాతీయ దృష్టికి తీసుకు వస్తున్నారు. నామినేషన్లు వేసినవారిలో

..:: మిగతా 2లో



రాష్ట్రపతికి తృటిలో తప్పిన ప్రమాదం

రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు ప్రమాదం తృటిలో తప్పింది. ఆమె ల్యాండ్ అయిన హెలిప్యాడ్ కుంగడంతో హెలికాప్టర్ ఒక పక్కకు ఒరిగింది. కేరళ రాష్ట్రం కొచ్చిలోని ప్రమదం స్టేడియంలో ఈ ఘటన చోటు చేసుకుంది.

11



ఫలించిన ప్రధాని 'స్వదేశీ' మంత్రం

ఈ సంవత్సరం దీపావళి భారత ఆర్థిక వ్యవస్థకు ఒక కొత్త వెలుగు ఇచ్చింది. దేశ మార్కెట్లు మునుపటి అమ్మకాల రికార్డులన్నింటినీ బద్దలు కొట్టాయి. ఈ పండుగ సీజన్‌లో భారతదేశం రికార్డు స్థాయిలో రూ.6.05 లక్షల కోట్ల వ్యాపారాన్ని సృష్టించింది.

11

వాడెవడు, వీడెవడు!



- మా మీద పెత్తనం చెలాయించడానికి?
- బాంబు పేల్చిన మాజీ మంత్రి జీవన్ రెడ్డి
- కాంగ్రెస్ పార్టీలో అంతర్గత విభేదాలు
- రాష్ట్ర రాజకీయాలను కుదిపేసిన వైనం
- సీఎం, ముగ్గురు మంత్రులపై జీవన్ విసుర్లు

ప్రతిపక్షం బ్యూరో, కరీంనగర్

అక్టోబర్ 22: 'వాడెవడు, వీడెవడు మా మీద పెత్తనం చెలాయించడానికి?' అంటూ మాజీ మంత్రి జీవన్ రెడ్డి బాంబ్ పేల్చారు. అధికార పార్టీలో అంతర్గత విభేదాల బహిరంగ ప్రదర్శన పెను సవాల్‌గా మారింది. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి కొన్ని నెలలే అయినా, పార్టీలో అసంతృప్తి మాత్రం బహిరంగంగా చెలరేగుతోంది. జగిత్యాల నియోజకవర్గం ఎమ్మెల్యే, సీనియర్ నాయకుడు టి. జీవన్ రెడ్డి చేసిన సంచలన వ్యాఖ్యలు రాష్ట్ర రాజకీయాలను కుదిపేశాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు శ్రీధర్ బాబు, అడ్లూరి లక్ష్మణ్ రెడ్డిపై ఆయన

..:: మిగతా 2లో

వేగంగా 'ఉస్మానియా' పనులు

- రెండేండ్లలో నిర్మాణాలు పూర్తి చేయాలి
- ఇందుకు అధికారులతో సమన్వయ కమిటీ
- వందేళ్ల అవసరాలకు తగినట్లు వసతులు
- ఆధునిక వైద్య పరికరాలు సమకూర్చుకోవాలి
- పనుల తీరుపై తరచూ క్షేత్ర స్థాయిలో తనిఖీ
- అధికారులతో సమీక్షలో సీఎం రేవంత్ రెడ్డి

ప్రతిపక్షం స్టేట్ బ్యూరో

హైదరాబాద్, అక్టోబర్ 22: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భావిస్తున్న ఉస్మానియా నూతన భవనాల నిర్మాణం రెండేండ్లలో పూర్తి చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. తన నివాసంలో ఆయన బుధవారం నాడు సమీక్ష నిర్వహించారు. నూతన ఆసుపత్రి అవసరాలకు తగినట్లు అధునాతన వైద్య పరికరాలను సమకూర్చుకోవాలని, ఇందుకు సంబంధించి తగిన ప్రణాళికలు

..:: మిగతా 2లో






ఢిల్లీలో పెరుగుతున్న కాలుష్యం

దేశ రాజధాని ఢిల్లీ లో వాయు కాలుష్యం పెరిగిపోయింది. దీపావళి అనంతరం ప్రమాదకర స్థాయికి చేరుకుంది. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. బుధవారం ఉదయం అధ్వాన స్థితికి చేరింది.

11



ప్రేమ్ సాగర్ రావు పరిస్థితి విషమం

- కోయంబత్తూరు ఆసుపత్రికి తరలింపు!

మంచిర్యాల కాంగ్రెస్ ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు పరిస్థితి విషమంగా ఉందని సమాచారం. ఆయన గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో భాధపడుతూ గచ్చిబౌలిలోని ఏఐజీ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు.

..:: 2లో



ఆవిష్కరణలకు కేంద్రం హైదరాబాద్

- యువ ఆవిష్కర్తలు దూసుకు వెళ్తున్నారు
- తెలంగాణలో ప్రపంచస్థాయి వ్యవస్థల రూపకల్పన
- పరిశోధనా సంస్థలు, పెట్టుబడిదారులకు స్వాగతం
- అంతర్జాతీయ సదస్సులో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

ప్రతిపక్షం స్టేట్ బ్యూరో

హైదరాబాద్, అక్టోబర్ 22: పండిట్ జవహర్ లాల్ నెహ్రూ కాలం నుంచి హైదరాబాద్ సైన్స్, ఆవిష్కరణలకు కేంద్రంగా విరాజిల్లుతోందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. బుధవారం నాడు జేఆర్సీ కన్వెన్షన్ లో నిర్వహించిన 'బయో ఇన్స్ పైర్ ఫ్రాం టియర్స్ 2025- ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్ ఆన్ స్పేస్ ఎకానమీ, బయో మిమిక్రీ అండ్ ఎక్స్‌ట్రాటెరెస్ట్రియల్ రిసోర్స్' సదస్సులో

..:: మిగతా 2లో

నేడు తెలంగాణ కేబినెట్ భేటీ

- కీలక నిర్ణయాలు తీసుకునే అవకాశం
- బీసీ కోటా, 'స్థానిక' ఎన్నికలపై చర్చ
- న్యాయ నిపుణుల నివేదిక పరిశీలన
- ఇద్దరు పిల్లల నిబంధనపై ఆర్డినెన్స్



ప్రతిపక్షం స్టేట్ బ్యూరో

హైదరాబాద్, అక్టోబర్ 22: తెలంగాణ కేబినెట్ గురువారం నాడు సమావేశం కానుంది. మధ్యాహ్నం మూడు గంటలకు సచివాలయంలో సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన కేబినెట్ భేటీ అవ్వనుంది. ఈ సమావేశంలో బీసీ రిజర్వేషన్లు, స్థానిక సంస్థల ఎన్నికలపై కీలక నిర్ణయాలు తీసుకోనుంది. బీసీ రిజర్వేషన్లపై హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు, సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో ప్రభుత్వం న్యాయ నిపుణుల కమిటీ వేసింది. న్యాయ నిపుణుల రిపోర్ట్ ప్రభుత్వానికి చేరింది. కేబినెట్ ఈ నివేదికపై చర్చించి బీసీ రిజర్వేషన్లపై ప్రభుత్వం తీసుకోవాల్సిన తదుపరి చర్యలపై సమాలోచనలు జరపనుంది. అంతేకాదు, రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల తీసుకున్న ఇద్దరు పిల్లల నిబంధనను రద్దు చేసే ఆర్డినెన్స్‌కు మంత్రివర్గం ఆమోదం తెలపనుంది. ఎస్ఎల్‌బీసీ పునరుద్ధరణ, కాళేశ్వరం పునరుద్ధరణ, తుమ్మిడిహట్టి వద్ద ప్రాణహిత చేవెళ్ల నిర్మాణం సహా పలు నీటి పారుదల ప్రాజెక్టులపై కేబినెట్ చర్చించనుంది. ఎస్ఆర్ఎస్‌పీ రెండో దశకు రామిరెడ్డి దామోదర్ రెడ్డి పేరుకు ఆమోదం తెలిపే అవకాశం ఉంది. వీటితోపాటు మరికొన్ని ప్రభుత్వ పాలసీ విధానాలపై కేబినెట్‌లో నిర్ణయం తీసుకొనే అవకాశం ఉంది.



భారీ వానలతో దెబ్బ తిన్న ఉల్లి పంట

ప్రస్తుతం దేశవ్యాప్తంగా ఉల్లి రైతులకు కోయకుండానే కన్నీళ్లు వస్తున్నాయి. పెట్టిన పెట్టుబడిలో పదో వంతు కూడా వారి చేతికి రావడం లేదు. రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

11